క్లుప్తంగా

ఉత్తమ సేవా పురస్కారం



అవార్డు అందుకుంటున్న ప్రభాకర్‌రెడ్డి

హయత్‌నగర్: మమత ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి 2024 ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ బుధవారం నగరంలోని ప్లాజా హోటల్‌లో నిర్వహించిన ఉగాది పురస్కారాలలో భాగంగా జస్టిస్ సుధా పెరుగు, హైకోర్టు న్యాయమూర్తి పొన్నూరు మదన్‌మోహన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారు అవార్డును అందించారని, దీంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. సీఈఓ సత్యవోలో రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గుమ్మి రాంరెడ్డి, రవిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు తాగునీరు పంపిణీ



భక్తులకు తాగునీరు పంపిణీ చేస్తున్న గ్రామస్తులు

మాడ్గుల: మండలంలోని ఇర్విన్ గ్రామంలో బుధవారం మధ్యాహ్నం శిరుసనగండ్ల సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దళపతి గౌడ్, దేవాదాయ కమిటీ గ్రామ అధ్యక్షుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో ఇర్విన్, చారగొండ వెళ్లే రహదారిపై చలివేంద్రం ఏర్పాటు చేశారు. భక్తులకు ఉచితంగా తాగునీరు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎండలో దర్శనానికి వెళ్లే భక్తుల దాహార్తి తీర్చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సమీర్ ,గ్రామస్తులు యాదయ్య, శంకర్, శ్రీనివాస్, రామచంద్రయ్య, శివ, పవన్, కొండయ్య, మోక్ష, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి



బియ్యం, చీర అందజేస్తున్న ఎంపీటీసీ జ్యోతినాయక్ తదితరులు

యాచారం: పేదలను ఆర్థికంగా ఆదుకోవడం, సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని మంతన్‌గౌరెల్లి ఎంపీటీసీ సభ్యులు కొర్ర జ్యోతినాయక్ పేర్కొన్నారు. గ్రామంలో రమావత్ శోభ, నరేందర్ దంపతుల కూతురు దివ్య వివాహం గురువారం జరగనుంది. దీంతో దివ్య వివాహనికి బుధవారం కొర్ర జ్యోతి నాయక్ క్వింటాల్ బియ్యం, ఒక పట్టుచీర అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కొర్ర అరవింద్‌నాయక్, నాయకులు కడారి యాదయ్య, తారసింగ్, అఖిల్‌ఖాన్, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వీధి నాటకం



నక్కలపల్లిలో నాటక ప్రదర్శనలో పాల్గొన్న గౌరీ సతీశ్ తదితరులు

మొయినాబాద్‌రూరల్: కంప్యూటర్ యుగంలో గ్రామాల్లో నేటికీ వీధి నాటకాలతో ప్రజలను కనువిందు చేయడం ఎంతో అభినందనీయమని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో భక్త మార్కండేయ విలాసం వీధి నాటకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నాటకాన్ని నేర్పించిన పంతులు మాసుల నర్సింహులు వివిధ వేషాధారణలు, మారుతీ మతిదేవి, మార్కండ మహారుషి, శంకరుడు వివిధ వేషాల్లో నాటకాన్ని ప్రదర్శించారు. ఈ వీధి నాటకాన్ని చూడడానికి చుట్టూ పక్కల గ్రామాల నుంచి వేలాది మంది తరలివచ్చి కనువిందు అయ్యారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు దర్శన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానయ్య, ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్, అంజయ్యగౌడ్, రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: మైసిగండి సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న నాయకులు



ఇబ్రహీంపట్నం రూరల్: దండుమైలారంలో అన్నదాన చేస్తున్న నిర్వాహకులు



మాడ్గుల: బ్రాహ్మణపల్లిలో..

కల్యాణం.. కమనీయం

రాములోరి కల్యాణం పురస్కరించుకొని బుధవారం వాడవాడలా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఆయా ఆలయాల్లో మండప వేదిక, చలువ పందిళ్లు, పచ్చటి మామిడి, అరటి, కొబ్బరి తోరాణలు, తమలపత్ర పుష్పాలతో చూడముచ్చటగా అలంకరించారు. అనంతరం వేద పండితులు వేదమంత్రోచ్ఛరణల మధ్య సీతారామచంద్ర స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుకను భక్త జనుల శ్రీరామనామ జపం మధ్య వైభవంగా నిర్వహించారు. ప్రజలు వేలాది మంది హాజరై సీతారామచంద్రుల కల్యాణ వేడుకను తిలకించారు.



మొండిగౌరెల్లి గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన గ్రామస్తులు



కడ్తాల్: ఉత్సవమూర్తులనుకు మొక్కుతున్న భక్తురాలు



కడ్తాల్: లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో



కడ్తాల్: రావిచేడ్‌లో ఉత్సవమూర్తులను పూజిస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్: రావిచేడ్‌లో కల్యాణ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఇతర నాయకులు



ఆమనగల్లు: సీతారామచంద్రులకు తలంబ్రాలు పోస్తున్న చైర్మన్ రాంపాల్‌నాయక్ తదితరులు



ఆమనగల్లు: సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



మొండిగౌరెల్లి గ్రామంలో



అబ్దుల్లాపూర్‌మెట్ : మజీద్‌పూర్‌లో



నల్లవెల్లి గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని జరిపిస్తున్న గ్రామస్తులు



యాచారం: సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న ఎంపీపీ సుకన్య భాషా దంపతులు



తుర్కయంజాల్: ఇంజాపూర్‌లో స్వామివారి కల్యాణంలో పాల్గొన్న నాయకులు



మంచాల: ఆరుట్లలో సీతారాముల కల్యాణోత్సవం



తలకొండపల్లి: జంగారెడ్డిపల్లిలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు



తలకొండపల్లి: చంద్రధనలో భక్తులకు అన్నదానం



ఇబ్రహీంపట్నం రూరల్ : ఆదిబట్ల మున్సిపాలిటీ కేంద్రంలో



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో..



ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మండలంలోని రాయిపోల్ గ్రామంలో

భక్తిశ్రద్ధలతో ఈదమ్మ బోనాలు



నృత్యాలు చేస్తున్న పోతరాజులు

కడ్తాల్: మండల కేంద్రంలోని ఈదమ్మ దేవాలయంలో, ఈదమ్మ దేవత ఆలయ మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం ఈదమ్మ బోనాలను వడ్డెర కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు చూడముచ్చటగా అలంకరించిన బోనం కుండలతో, మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ఉరేగింపు నిర్వహించారు. డప్పు దరువుల హోరు, మహిళలు, యువతి యువకుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలతో చల్లగా చూడాలని ఈదమ్మ అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



బోనాల ఊరేగింపు

పోలింగ్ బూత్‌లలో వసతులు కల్పించాలి

డీటీ సంతోష్

తలకొండపల్లి: మండలంలో ఎంపిక చేసిన 39 పోలింగ్ బూత్ సెంటర్‌ల్లో మౌలిక వసతులు కల్పించాలని టీడీ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో బీఎల్ఓలకు సూచించారు. మంచినీటి వసతి, టా యిలెట్లు, కరెంట్, తదితర కనీస అవసరాలను ఏ ర్పాటు చేయాలన్నారు. అలాగే, మండలంలో 85 ఏళ్ల పైబడి న వృద్ధులు, వికలాంగులు సుమారుగా 500 మంది ఉన్నారని, వీరందరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాలని గుర్తించినట్లు చెప్పారు. వీర ందరికీ 12డి ఫామ్‌ను పంపిణీ చేశాం.. పూర్తి చేసిన ఫామ్‌లను ఈ నెల 20 లోగా అందించాలన్నారు. మే 3 నుంచి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

వెండి కిరీటం బహూకరణ



ఆంజనేయుడికి పూజలు చేస్తున్న ఎంపీపీ కృపేష్ దంపతులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం ఎంపీపీ మాధవి కృపేష్ దంపతులు పోచారం ఆంజనేయస్వామికి బుధవారం వెండి కిరీటాన్ని బహూకరించారు. అనంతరం శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

కడ్తాల్: మండలంలోని మైసిగండి రామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో శ్రీ కోదండ రామచంద్రుల స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథంపై అధిష్ఠింపజేసి ఆలయ పరిసరాలలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ. స్నేహలత, ట్రస్టీ శిరోలీ, ఆలయ అర్చక సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా షావలి గంధోత్సవం



దర్గా వద్ద గంధం సమర్పిస్తున్న ముస్లింలు

ఆమనగల్లు: పట్టణంలో హజ్రత్ సయ్యద్ జలాలుద్దీన్ షావలి గంధోత్సవాన్ని మంగళవారం రాత్రి ముస్లిం నాయకులు, యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సయ్యద్ ఖలీల్, మహ్మద్ మోజం, మహ్మద్ జహంగీర్‌ల ఇంటి నుంచి గంధోత్సవం బయలుదేరింది. అనంతరం స్థానిక పట్టణంలోని ప్రధాన వీధుల నుంచి గంధోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇమామ్ మౌలానా అబ్దుల్ వాహెర్ ఆధ్వర్యంలో ప్రత్యేక దువా, ప్రార్థనలు నిర్వహించి గంధాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ మసీదు కమిటీ అధ్యక్షుడు మహ్మద్ మాసూం, ఖాదర్‌ఖాద్రి, నాయకులు అలీబేగ్, బాబా షర్ఫుద్దీన్, చాంద్‌పాషా, అబ్దుల్ జబ్బార్, నయీం, జలాల్, షేక్ అహ్మద్, షఫీ ఉల్లా, మహబుబ్ ఖురేశ్, హమీద్, అలీం, అబ్బాస్, ఇస్మాయిల్, అబ్బు, జానీపాషా, నయీం పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా కండెసాయి



ఆమనగల్లు: జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడిగా ఆమనగల్లు పట్టణానికి చెందిన కండెసాయి నియమితులయ్యారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు యాదీష్‌ల ఆధ్వర్యంలో ప్రకటించిన జిల్లా బీజేవైఎం కమిటీలో ఆమనగల్లు మండలానికి చెందిన ఇద్దరికి చోటు దక్కింది. జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడిగా కండెసాయి, జిల్లా బీజేవైఎం కార్యదర్శిగా పోలెపల్లికి చెందిన ఒగ్గు ప్రభాకర్‌ను నియమించారు. ఈ సందర్భంగా కండెసాయి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రెండవసారి బీజేవైఎం ఉపాధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.